01 page 11_01 page 11.qxd 11-04-2026 PM 10:27 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
12 ఏప్రిల్ 2026 ఆదివారం పేజీలు 4

సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడి, సమాజంలో సమానత్వం కోసం మార్గం చూపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా, ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిఈ సందర్భంగా వారు మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు కల్పిస్తూ, మహిళల సాధికారతకు పునాది వేసిన మహాత్మా జ్యోతిరావు ఫూలే సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపు నిచ్చారు.అంతేకాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలు నిలబెట్టడంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఫూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళ నేతలు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో..
పేదలకు అన్యాయం

- గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన మంత్రి టీజీ భరత్ గుప్తా

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త : కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం పర మాణు దొడ్డి తాండ గ్రామానికి చెందిన గంగ నాయక్ మంగళగిరిలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ సమర్పించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, తమ మూడు కుటుంబాలకు మాత్రం స్థానిక నేతలు రాజకీయ కక్షతో అడ్డుపడ్డారని వాపోయారు. జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ తమకు దక్కాల్సిన ఇళ్ల స్థలాలను నిలిపివేశారని, తాము టిడిపి కార్యకర్తలమని కారణంగా అన్యాయం జరిగిందని ఆరోపించారు. తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రి టీజీ భరత్ గుప్తా, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మలకు విజ్ఞప్తి చేశారు. అలాగే గంగనాయక్ గ్రీవెన్స్‌లో మరో అర్జీ సమర్పిస్తూ గ్రామంలో భూమి వివాదాలపై ఫిర్యాదు చేశారు. 2001లో ఒక మహిళ ఉమ్మడి దారిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టిందని, ఇప్పుడు తమ భూమిలో దారి ఉందని చెప్పి వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. కొంతమంది అధికారులు, వైసీపీ నేతలతో కుమ్మక్కై తప్పుడు పత్రాలు, మ్యాపులు సృష్టించి రీసర్వే పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పాత రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. సత్యసాయి జిల్లా నారిపల్లి గ్రామానికి చెందిన షేక్ హసన్ పీరా కూడా తన సమస్యను వివరించారు. వంక పోరంబోకు భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నప్పటికీ విద్యుత్ సౌకర్యం లేక పంటలు పండించలేకపోతున్నామని తెలిపారు. ఇక పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాలు, ఉద్యోగాలు, వైద్య సహాయం వంటి అనేక సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఏడాది నిర్లక్ష్యం..
మార్చిలో.. పన్ను వసూళ్లు.!

- పురపాలక పై ప్రజల ఆగ్రహ జ్వాలలు
- నీటి కనెక్షన్లు కట్ చేస్తూ వసూళ్లు
- కోట్లలో బకాయిలు.. పర్యవేక్షణ లోపం
- మార్చి నుంచి అకస్మాత్తుగా డ్రైవ్
- బాధ్యతలేని అధికా(సూ)రిల వల్లే నిర్లక్ష్యమా.?
- ఏ గ్రేడ్ కు చేరేది ఏన్నడు..?
- ప్రజలపై భారం.. ప్రభుత్వంపై వ్యతిరేకత

పురపాలక సంస్థలో ఏడాది పొడవునా పన్నుల వసూళ్లపై నిర్లక్ష్యం ప్రదర్శించిన రెవెన్యూ విభాగం, ఆర్థిక సంవత్సరం ముగింపు సమయంలో అకస్మాత్తుగా చేపట్టిన భారీ వసూళ్ల డ్రైవ్ ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ముందస్తు ప్రణాళిక లేకుండా మార్చిలో 50 శాతం వడ్డీ రాయితీ పేరుతో ఒక్కసారిగా ఒత్తిడి పెంచడం, నీటి కనెక్షన్లు కట్ చేయడం వంటి కఠిన చర్యలు పురవాసులను ఇబ్బందులకు గురిచేశాయి. కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోవడానికి పర్యవేక్షణ లోపమే కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ అధికా(సూ)రి కేవలం జేబులు నింపుకోవడానికి హడావుడి చేశాడే తప్ప..పన్ను వసూళ్లు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్లే వెనకబడినట్లు విమర్శలున్నాయి. పైసలిస్తే గాని ఫైల్ ముందుకు కదలడం లేదని బాధితులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి నిర్లక్ష్యంపు అధికారులను దూర ప్రాంతాలకు బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఏడాది మొత్తం అవగాహన కల్పించని అధికారులు చివరి నిమిషంలో కట్టండి లేకపోతే చర్యలు" అన్న విధంగా వ్యవహరించడం ప్రభుత్వంపై వ్యతిరేక భావన పెంచింది. డీ గ్రేడ్ కు పడిపోయిన పురపాలక ప్రతిష్ఠను కాపాడే క్రమంలో తీసుకున్న ఈ హడావుడి చర్యలు ప్రజలపై భారంగా మారాయి. ఇకపై ప్రణాళికా బద్ధంగా, ఒత్తిడి లేకుండా పన్నుల వసూళ్లు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మిగనూరు పురపాలక సంస్థలోని రెవెన్యూ విభాగం పనితీరు మరోసారి వివాదాస్పదంగా మారింది. స్థిరాస్తి పన్ను, నీటి పన్నుల వసూళ్లలో ఏడాది పొడవునా నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికా(సూ)రిలు, ఆర్థిక సంవత్సరం ముగింపు సమయానికి ఒక్కసారిగా ప్రజలపై ఒత్తిడి పెంచడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. పన్నుల వసూళ్లలో ముందు చూపు లేకపోవడం, ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రభుత్వం పైనా ప్రజల్లో వ్యతిరేక "భావన పెరిగినట్లు సమాచారం.

ఏడాది మొత్తం నిర్లక్ష్యం..చివర్లో హడావుడి..!

ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే ప్రజలకు పన్నుల డిమాండ్ నోటీసులు అందజేయాల్సిన బాధ్యత రెవెన్యూ విభాగంపై ఉంటుంది. ఏప్రిల్, మే నెలల్లో నోటీసులు ఇచ్చి, ఆరు నెలల వ్యవధిలో రెండు దఫాలుగా పన్నులు వసూలు చేయడం సాంప్రదాయ ప్రక్రియ. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది కలిసి పన్నులు వసూలు చేయాల్సి ఉంటుంది.ఈ ప్రక్రియను కమిషనర్ పర్యవేక్షించాల్సి ఉంటుంది.అయితే ఈ విధానం ఎమ్మిగనూరు పట్టణంలో పూర్తిగా అమలు కాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడాది మొత్తం సరైన ఫాలోఅప్ లేకుండా గాలికి...

● వివరాలు 2లో

పూలే ఆశయాలు..
ఆచరణలో పెట్టాలి

నంద్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి : సామాజిక సమానత్వం విద్యావిస్తరణ మహిళా సాధికారిక కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే అశయాలను ప్రతి ఒక్కరు అచరణలో పెట్టాలని రాష్ట్ర ముప్లాంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారము నంద్యాల పట్టణంలోని పద్మావతి నగరు అర్చివద్ద మహ్మాత జ్యోతిరావ్ పూలే గారి 200 వ జయంతి సందర్భముగా నిర్వమించిన కార్యక్రమంలోమంత్రి జిల్లా కలెక్టరు రాజకుమారి జేసి కార్తిక్‌ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు. అనంతరము ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జయంత్సోవ సభను మంత్రి కలెక్టరు ప్రారంబించారు. ఈసందర్భముగూ మంత్రి మాట్లాడుతూ పూలే బారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుబావుడని చెప్పారు. కులమత వివక్షలను ఎదుర్కొంటు సమాన హక్కుల కోసం పోరాడిన అయరన జీవితము నేటి తరాలకు స్ఫూర్థిదాయకమన్నారు. సమాజములో వునుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్య ప్రదాన సాదనమని సూలే చూపిన మార్గాన్నిఇ అనుసరించడము ద్వారనే సమగ్ర అబివృద్ధి సాద్యమవుతుందని చెప్పారు కలెక్టరు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావ్ పూలే సమాజములో సమానత్వాన్ని నెలకోల్పెందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ విద్యప్రాదాన్యతను గుర్తించి తనబార్య సావిత్రిబాయపూలే సహకారముతో అడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించడమయు చారిత్రిత్మాక ఘట్టమని చెప్పారు.

స్విమ్మింగ్ చేయడం ఆహ్లాదకరంగా ఉంటుంది

: ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి

డోన్ ఏపిల్ 11 ప్రభాతవార్త : స్విమ్మింగ్ చేయడం మనిషికి ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు శనివారము పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో మైఖేల్ స్విమ్మింగ్ పూల్ ను ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన జనసేన యువ నాయకులు మైఖేల్ సొంత నిధులతో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా స్విమ్మింగ్ వివిధ జిమ్ లను ఏర్పాటుచేసి నందుకు సంతోషంగా ఉందని అనంతరం తన కుమారుడు రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలును ప్రజల మధ్య జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు లక్క సాగరం లక్ష్మిరెడ్డి జనసేన నాయకులు మోహన్ రెడ్డి మైఖేలు రాఘవేంద్ర గౌడ్ గొల్ల లక్ష్మీనారాయణ యాదవ్ సప్త శైల సతీష్ కాంట్రాక్టర్ వెంకటరాముడు నాగేశ్వరరావు వడ్డే వీరాంజనేయులు వడ్డే రమణబాబు తదితరులు పాల్గొన్నారు

ప్రజల అర్జీలు స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ, వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బాధితుల

సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధమైన సమస్యలపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి స్పందించిన తీరుకు ప్రజల నుంచి సానుకూల స్పందన వ్యక్తమైంది. సమస్యల పరిష్కారంపై ఆయన చూపిన చొరవతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

రూ.4 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి బీసీ

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శనివారం ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ నుండి భారీ జనసమీకరణతో ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఎదరుగా ఉన్న సీసీరోడ్డును మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఓవర్‌హెడ్ ట్యాంకును ప్రారంభించారు. అనంతరం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల బహిరంగ సమావేశంలో మంత్రి బీసీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను తూచతప్పకుండా అమలుచేశామని మండల కేంద్రానికి గత వైసీపీ ప్రభుత్వంలో పారిపోయిన పరిశ్రమలను టీడీపీ అధికారంలోకి రాగానే రాంకో రెండవ ప్లాంట్, అల్ట్రాటెక్ రెండవ ప్లాంట్ పరిశ్రమలు రావడం జరిగిందని వీటివల్ల మండలంలోని యువకులకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. మండలంలో సింగల్ రాయల్టీమీద గనుల యజమానులకు నాపరాతిని ట్రాన్స్‌పోర్టుచేసే విధంగా అవకాశం కల్పించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ, వృద్దులకు పెన్షన్లు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఘనత టీడీపీకే దక్కిందన్నారు. వైసీపీ వారు మేం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక విమర్శిస్తున్నా రని వైసీపీకి 151 సీట్ల నుండి 11 సీట్లకు తగ్గించినా వారికి ఇంకా బుద్ధిరాలేదని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, మండల ఎంపీడీవో, తహశీల్దార్, ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ, మండల టీడీపీ నాయకులు విఆర్ లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు శివారెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, మండలంలోని అన్నిగ్రామాల టీడీపీ నాయకులు, తదితరలందరు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ

జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త : కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, మాజీ ఎంపీలు డాక్టర్ ఎన్. సంజీవ్ కుమార్, డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పూలే విగ్రహానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మహాత్మా పూలే సేవలను స్మరించారు. కృష్ణమ్మ మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్తగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, వితంతు వివాహాల ప్రోత్సాహం, మహిళా విద్య అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1848లో పుణేలో బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు మార్గం చూపారని వివరించారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కృష్ణమ్మ పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి మానవత్వం నెలకొల్పేందుకు ఆయన చూపిన మార్గం ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూలే ఘనంగా నివాళులు అర్పించారు.

ఘోర రోడ్డు ప్రమాదం..!

- ఒకరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

ఆదోని క్రైమ్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ఆదోని ఇస్వ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిరుగుప్ప నుంచి ఆదోని వైపు వెళ్లే ప్రధాన రహదారిపై, ఆదోని మండలం మదిరే గ్రామం వెలువల ఉన్న శ్రీ లక్ష్మమ్మ వేర్‌హౌస్ సమీపంలో ఈ ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గకు చెందిన ఆర్. అర్పిత (30) తన స్నేహితులు షర్మిల, క్షిప్ర, ప్రదీప్‌లతో కలిసి రాయచూరు జిల్లా లింగసుగూరులో జరుగుతున్న స్నేహితురాలి వివాహానికి హాజరు కావడానికి బయలు దేరారు. వీరు కే ఏ 05 ఎన్ క్యు 0026 నంబర్ గల హ్యుందాయ్ వెన్యో కారులో ప్రయాణిస్తున్నారు. వాహనాన్ని ప్రదీప్ నడుపుతున్నాడు. మదిరే గ్రామం సమీపానికి చేరుకున్న ప్పుడు, డ్రైవర్ ప్రదీప్ నిద్రమత్తులో ఉండి అధిక

వేగంతో నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో, కారు అదుపు తప్పి రహదారి కుడివైపున ఉన్న వేప చెట్టును బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన శబ్దం ఉదయం నిశ్శబ్దాన్ని చీల్చినట్లుగా మారింది. ఈ ప్రమాదంలో అర్పిత, షర్మిల, ప్రదీప్‌లు తీవ్ర గాయాలతో రక్తస్రావానికి గురయ్యారు. కాగా క్షిప్ర తలకు, మెడకు తీవ్ర గాయాలు కావడంతో పాటు కడుపుపై బలమైన దెబ్బ తగలడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, అంబులెన్స్ సహాయంతో గాయపడిన వారిని మరియు మృతదేహాన్ని ఆదోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

బనగానపల్లెలో.. వైఎస్సార్సీపీ క్యాడర్ సమావేశం

- 2029 ఎన్నికలకు సిద్ధం కావాలంటూ పిలుపు
- కష్టకాలంలో నిలిచిన కార్యకర్తలు మా గుండెల్లో ఉంటారు
- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి వైఎస్సార్సీపీ క్యాడర్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎరబోతుల పాపిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు భూమా కిషోర్ కుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి, అవుకు మండల వైఎస్సార్సీపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎరబోతుల పాపిరెడ్డి భూమా కిషోర్ కుమార్ రెడ్డి కాటసాని ఓబుల్ రెడ్డి కాటసాని తిరుపాల్ రెడ్డి లు మాట్లాడుతూ, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచే కార్యకర్తలే తమ గుండెల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉంటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో అలాంటి కార్యకర్తలను తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు గుప్పిస్తూ, సంపద సృష్టిస్తానని చెప్పిన ఆయన, ప్రజల కోసం కాకుండా కూటమి నాయకుల జేబులు నింపుతున్నారని ఆరోపించారు. అమరావతి పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని కూడా విమర్శించారు. రాష్ట్రంలో మంత్రుల అవగాహనలేమి కారణంగా రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2029 ఎన్నికల్లో కూటమి నాయకులకు గట్టి పాఠం చెప్పేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మనమందరం కష్టపడితే వైఎస్సార్సీపీ విజయం సాధ్యం అని స్పష్టం చేశారు. కార్యకర్తల ఐక్యతతోనే పార్టీ విజయాన్ని సాధించగలమని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖైర్, అత్తర్ జాహిద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, సిద్దం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సన్నల జనార్ధన్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, తోట బుచ్చిరెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, కునుకుంట్ల రామన్న, కే సురేష్, ప్రతాపరెడ్డి, టంగుటూరు లింగాల పెద్ద శివారెడ్డి, గాలి హనుమంతు రెడ్డి, వంగల సురేష్ రెడ్డి, కానాల నాగేశ్వరరెడ్డి, తిమ్మాపురం సురేష్ రెడ్డి, మెటికల నారాయణ, చెరువు పల్లె పుల్లయ్య, రామతీర్థం సురేష్, గోవిందన్నే బండి కారి వెంకటయ్య, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, సూర కిషోర్, నామాల మహేష్, నీలి శ్రీనివాసులు, సాంబశివారెడ్డి, నాగేంద్ర, తూర్పింటి శ్రీనివాసరెడ్డి, తులసి రెడ్డి, గోరంట్ల వెంకట రమణ, కే.వి సుబ్బారెడ్డి, ఈశ్వర నాయక్, పాపన్న, చెన్నపరెడ్డి, గడ్డం వెంకటేశ్వర రెడ్డి, సత్యం రెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పత్తి రాముడు, శంకర్ రెడ్డి, యున్నుస్, సుబ్బరాయుడు గౌడ్, తమ్మడపల్లె సుబ్బారెడ్డి, మధు నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత శుద్ధ జలాన్ని అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్న తెలుగు తమ్ముడు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ప్రజలందరికి స్వచ్చమైన జలమును అందించాలని నాటి శాసన సభ్యులు నేటి రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి గ్రామాల్లో ఉచిత మినరల్ వాటరు ప్లాంటును లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసి ప్రజల మనన్నలు పొందుతున్నారు. అయితే అయన చేస్తు మంచి కార్యక్రమాలను కొందరు తెలుగు తమ్ముళ్ల నగదు రూపములో మంచి నీళ్లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న వైనము సొదరదిన్నెలో చోటు చేసుకుంటుంది. కోవెలకుంట్ల మండల పరిదిలోని సొదరదిన్నె గ్రామంలో బిసి జనార్దన రెడ్డి 2014 ఎన్నికల సమయంలో ప్రజలందరికి శుద్ద జలము అందించాలనే తపనతో దాదావు 95శాతము గ్రామాల్లో మినరల్ వాటరు ప్లాంట్లను నిర్మాణము చేపట్టారు. అందులో బాగంగా సొదరదిన్నె గ్రామంలో కూడా రోడ్డును అనుకుని మినరల్ వాటరు ప్లాంటును లక్షలు ఖర్చు చేసి నిర్మాణము చేపట్టారు. దానిని గ్రామానికి అప్పగించడముతో నేటికి అగ్రామంలో గ్రామ సంఘం ఖర్చులు భరిస్తు ఎంతో మందికి దాహార్తి తీర్చుతున్నారు. నేటికి అక్కడ బిసి పేరు చెప్పు కుంటు బాటసార్లు తమదప్పికను తీర్చుకుంటున్నారు. ఈ గ్రామానికి మంచి నీటి కోసం కోవెలకుంట్ల, బీమునిపాడు, అమడాల గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు నిత్యము మంచినీటి తీసుకుని వెళ్లి బిసి జనార్ధనరెడ్డి చల్లగా ఉండాలని అశ్వీదిస్తున్నారు. అయితే దానిని అ గ్రామానికి చెందిన ఒక తెలుగు తమ్ముడు క్యాస్ చేసుకుంటున్నారు. ఒక పాఠశాలకు మినరల్ వాటర్‌ను సరపరా చేసేందుకు నెల రూ 1500 నగదు పోన్‌పే ద్వారా సోమ్ముచేసుకుంటు న్నట్లు సమాచారము ఈ తెలుగు తమ్ముడికి అపాఠశాల కరస్పాడెంట్ నుండి నెల నెల రూ 1500 పోన్ ద్వారా ముట్టుతున్నట్లు సమాచారం అయితే ఇక్కడ గ్రామ సంఘం ద్వారా నీటి అందరికి ఉచితంగా అందిస్తుంటే అ తమ్ముడికి పోన్ పే ద్వారా డబ్బులు ముట్టు తున్నట్లు తెలుస్తోంది.

ఏడాది నిర్లక్ష్యం.. మార్చిలో.. పన్ను వసూళ్లు.!

(మొదటి పేజీ తరువాయి) : వదిలేసి, మార్చి నెలకు చేరుకునే సరికి ఒక్కసారిగా భారీ స్థాయిలో వసూళ్ల డ్రైవ్ చేపట్టడం ప్రజలకు ఇబ్బందులు కలిగించింది. **నీటి కనెక్షన్లు కట్ చేస్తూ వసూళ్ల చేశారా..?** పన్నులు చెల్లించని వారిపై చర్యల పేరుతో నీటి కనెక్షన్లు నిలిపివేయడం వంటి చర్యలు చేపట్టడం పురవాసులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. పన్నులు వసూలు చేయడంలో ఈ విధమైన ఒత్తిడి పద్ధతులు ప్రజలలో భయాందోళనలు కలిగించాయి. ఏడాది మొత్తం చైతన్యం చేయకుండా చివరి నిమిషంలో ఒత్తిడి తేవడం సరైన పద్ధతి కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విధానంతో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరిగిందని వారు స్పష్టం చేస్తున్నారు. **కోట్లలో బకాయిలు... పర్యవేక్షణ లోపం..!** రెవెన్యూ విభాగం అధిపతి స్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల పన్నుల బకాయిలు కోట్ల రూపాయల వరకు పెరిగినట్లు తెలుస్తోంది. ఫీల్డ్ స్థాయిలో అధికారులు తిరగకపోవడం, వసూళ్లపై స్పష్టమైన అవగాహన లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శలు ఉన్నాయి. ఏడాది పొడవునా నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులు, చివర్లో వసూళ్ల పెంచి లక్ష్యాలను చేరుకున్నామని చెప్పుకోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల రూ. కోట్ల వసూళ్ల సాధించామని సంబరాలు జరుపుకోవడం కూడా విమర్శలకు దారి తీసింది. **మార్చి నుంచి అకస్మాత్తుగా డ్రైవ్..!** మార్చి నుంచి ఒక్కసారిగా వసూళ్లపై దృష్టి పెట్టడం, పై అధికారుల ఒత్తిడి మేరకు భారీ డ్రైవ్ చేపట్టడం జరిగింది. ఈ చర్యల వల్ల కిందిస్థాయి సిబ్బంది తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. అదే సమయంలో ప్రజలపై కూడా భారమైన ఒత్తిడి పడింది. ఏడాది మొత్తం నిద్రపోయి చివరి కొద్ది రోజుల్లో హడావుడిగా వసూళ్ల చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడినట్లు సమాచారం. ఇది పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏ గ్రేడ్ లో ఉన్న పురపాలక సంఘం రాష్ట్రంలోని పన్నుల వసూళ్లలో ఎమ్మిగనూరు వెనుకబడటంతో, సంస్థ కింది స్థాయి గ్రేడ్ కు పడిపోయిందని సమాచారం. పరిస్థితిని మార్చేందుకు అధికారులు చివరి నిమిషంలో చర్యలు చేపట్టినా, దాని ప్ర భావం ప్రజలపై పడింది. ప్రణాళికాబద్ధమైన విధానంలో వసూళ్ల చేపట్టకుండా, చివర్లో ఒత్తిడి తేవడం వల్ల సంస్థ ప్రతిష్ఠ దెబ్బతిన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. **ప్రజలపై భారం... ప్రభుత్వంపై వ్యతిరేకత..!** పన్నులు సకాలంలో వసూలు చేయకుండా బకాయిలు పేరుకుపోయేలా చేసి, తరువాత వాటిపై వడ్డీ మాఫీ ప్రకటించడం కూడా అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా భావిస్తున్నారు. ముందుగానే చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి రావాల్సిన అవసరం లేదని ప్రజలు అంటున్నారు. ప్రజలపై ఒక్కసారిగా ఒత్తిడి తేవడం, "కట్టండి, పెరకండి" అన్నట్లుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్దమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. **పన్నుల విధానంపై లోపించిన స్పష్టత..!** ప్రస్తుతం పన్నుల వసూళ్ల విధానంలో స్పష్టత లేకపోవడం కూడా సమస్యగా మారింది. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మార్చి వరకు కొనసాగుతుండగా, మొదటి మూడు నెలల్లో వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం ఉంటుంది. జూలై నుంచి 50 శాతం వడ్డీ విధించడం జరుగుతుంది. ఈ విషయాలను నోటీసుల్లో పేర్కొన్నప్పటికీ, ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా కొందరు ముందుగానే పన్నులు చెల్లిస్తుండగా, మరికొందరు చివరి నిమిషంలో ఒత్తిడితో చెల్లిస్తున్నారు. **ప్రజల్లో అవగాహన లేకపోవడం..అధికారుల వైఫల్యం.!** పన్నులపై ప్రజలకు అవగాహన కల్పించడం రెవెన్యూ విభాగం బాధ్యత, అయితే ఈ విషయంలో అధికారులు విఫలమయ్యారని స్పష్టమవుతోంది. ప్రతి మూడు నెలలకు లేదా ఆరు నెలలకు ఒకసారి పన్నులు చెల్లించేలా ప్రజలను ప్రోత్సహించాల్సి ఉండగా, అలాంటి చర్యలు కనిపించలేదని స్థానికులు చెబుతున్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఉంటే, ఈ పరిస్థితి రాకుండా ఉండేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. **సిబ్బంది నిర్లక్ష్యం... కిందిస్థాయి ఉద్యోగుల ఇబ్బందులు..!** రెవెన్యూ విభాగం సిబ్బంది ఏడాది మొత్తం ఇతర పనులపై దృష్టి పెట్టి, ప్రధానమైన పన్నుల (వసూళ్ల)ను పక్కన పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని ఫలితంగా చివరి నిమిషంలో కిందిస్థాయి సిబ్బంది తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఫీల్డ్లో తిరగకుండా పై స్థాయి అధికారులకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వలేక పోయినట్లు సమాచారం. ముందు చూపుతో చర్యలు తీసుకోవాలి ఇప్పటికైనా అధికారులు మేల్కొని 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళికాబద్ధమైన విధానంలో పన్నుల వసూళ్ల చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి మూడు నెలలకు లేదా ఆరు నెలలకు ఒకసారి వసూళ్ల నిర్వహిస్తే ప్రజలకు ఇబ్బందులు తక్కువగా ఉంటాయని సూచిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఒత్తిడి లేకుండా పన్నులు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. **సమతుల్యత అవసరం.. లేకపోతే మరింత వ్యతిరేక.?** పన్నుల వసూళ్ల ప్రభుత్వానికి ముఖ్యమైన ఆదాయ వనరు అయినప్పటికీ, వాటిని అమలు చేసే విధానం ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలి. బాధ్యతలేని అధికా(సూ)రిల వల్ల ఏర్పడిన పరిస్థి తులను సరిదిద్దకపోతే, ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఏది ఏమైనా, రూ. కోట్ల వసూళ్ల సాధించడం ఒకవైపు మంచి పరిణామమే అయి నప్పటికీ, ఆ ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు ప్రభుత్వ ప్రతిష్ఠపై ప్రభావం చూపకుండా చూడాల్సిన బాధ్యత చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టమవుతోంది.

ఎస్సీ ఎస్టీ దళిత వర్గాల ఆశాజ్యోతిజ్యోతిరావు పూలే

ఆత్మకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : శనివారం పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్ సమీపంలో మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సీ ఎస్టి దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జననం 11 ఏప్రిల్ 1827 సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడారు బాలికల విద్యకు శ్రీకారం చుట్టిన ప్రముఖుడు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మురహరి మల్లయ్య మాల మహానాడు జిల్లా నాయకులు సగినేల రవికుమార్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు భాషపోగు ల .దరగయ్య లంబాడి హక్కుల పోరాట గిరిజన సంఘం నాయకులు బాలు నాయక్.ఎంఎస్పి జిల్లా ప్రచార కార్యదర్శి కాటే పోగు నాగన్న. మల్లికార్జున నాయక్.ఎమ్మెస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి. భాషాపోగుల . చిన్న వెంకటరమణ ముష్టపల్లె తిరుపతయ్య.మాల మహానాడు మండల నాయకులు రాఘవేంద్ర ఎమ్మెస్పీ నాయకులు రాఘవేంద్ర బిసి కార్యకర్తలు నాయకులు ఓబులేష్ పాల్గొన్నారు.

మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే..

ఆత్మకూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని టిడిపి సీనియర్ నాయకులు పటాన్ నాగూర్ ఖాన్, టిడిపి మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి కరివేన గ్రామ టిడిపి నాయకులు గిరిజన జాతి ముద్దుబిడ్డ రవి నాయక్ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, కోయ హోటల్ మున్నా, పట్టణ, మండల అధ్యక్షులు వేణు గోపాల్, రవీంద్ర బాబులు అన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకల సందర్భంగా సంగమేశ్వర సర్కిల్ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. బీసీ నాయకులు రామకృష్ణ, నబీ, ఏస్తేరయ్య, రామకృష్ణ గౌడ్, రామనరసయ్య, సేనా రెడ్డి పాల్గొన్నారు.

నీటి భద్రతతోనే భూగర్భ జలాలు పెంపు..

పెద్దకడబూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : నీటి భద్రతతోనే భూగర్భ జలాలు పెరుగుతాయని అందుకోసం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వంద రోజులు పాటు ప్రత్యేక ప్రణాళికతో పనులు చేపడుతున్నట్లు టిడిపి సీనియర్ నేతలు బసలదొడ్డి ఈరన్న, వీరేష్ గౌడ్, మండల కన్వీనర్ జి మల్లికార్జున్ లు అన్నారు శనివారం మండల పరిధిలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో భాగంగా బసలదొడ్డి చిన్న తుంబలం గ్రామాల్లో ఇరిగేషన్ జెఇ సంజీవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు కాలువలు పునరుద్ధరణ తో భూగర్భ జలాలు పెరుగుతాయని అందుకోసం క్షేత్రస్థాయిలో అధికారుల బృందం పర్యటించి పనులను గుర్తించడం జరుగుతుందన్నారు ఈ విషయమై కూటమి ప్రభుత్వము వందరోజుల కార్యక్రమానికి పిలుపునిచ్చింది అన్నారు ఇందుకు రైతులు సహకరించాలన్నారు పులికనుమ , రాయల్ చెరువులను అభివృద్ధి చేసి సాగు తాగు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు ప్రజల భాగస్వామ్ తోనే నీటి యజ్ఞం విజయవంతం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ హనుమయ్య ఇరిగేషన్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణే ఐ.సి.డి.ఎస్ ధ్యేయం..

చాగలమర్రి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : మాతా శిశు సంరక్షణే ఐసిడిఎస్ ధ్యేయమని చాగలమర్రి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శనివారం ఆమె గుంత పాలెం వీధిలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు బాలింతలకు, కిశోర బాలికలకు పౌష్టి కాహారం పై అవగాహన కల్పించారు. రంగురంగుల ఆహార పదార్థాల ప్రభావం చిన్నపిల్లలపై పడుతుందన్నారు. కుర్ కురేలు, రకరకాలైన స్పైసీ ఆహార పదార్థాలు, ఐస్ క్రీమ్ లు పిల్లలకు తినిపించకుండా ఇంటిలో చేసిన వంట, ఆహారంతో పిల్లలకు అలవాటు చేయాలని ఆమె సూచించారు. బాల్య వివాహాలు, పౌష్టికాహార లోపంతో బిడ్డలను ప్రసవిస్తే అటువంటి పిల్లలు బలహీనులై ఆహార లోపంతో ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉందన్నారు. జన్మనిచ్చిన తల్లికి కూడా ఇబ్బందికరంగా లేకుండా సరియైన విధంగా పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం పిల్లలకు అందించాలన్నారు. చిరుధాన్యాలు, పండ్లు, పల్లీలు, పప్పులు శనగలు తదితర వాటిని స్నాక్స్ గా పిల్లలకు ఇవ్వాలన్నారు. ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, తినడం మంచిదన్నారు. వార్డు ఇంచార్జ్ , పెద్ద బికారి (కాంట్రాక్టర్) అంగన్వాడి టీచర్లు చంద్రకళ,రాధా,రజిని,అంగన్వాడి సహాయకురాలు రహిమూన్ అంగన్వాడిలబ్ధిదారులు, పాల్గొన్నారు.

శ్రీ పెద్దమ్మతల్లి దేవర జాతరకు మాజీ ఎమ్మెల్యే

బనగానపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : బనగానపల్లె పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో సంజామల మండలం నొస్సం గ్రామానికి చెందిన శ్రీ పెద్దమ్మతల్లి దేవర జాతర సందర్భంగా ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. నొస్సం గ్రామ పెద్దలు మల్కిరెడ్డి రఘురామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, గాథంశెట్టి రమణయ్య, గాథంశెట్టి రాఘవేంద్ర, చిన్న వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డి, బలరామిరెడ్డి, పార్థసారధిరెడ్డి, కుమ్మరి పెద్దన్న తదితరులు కలిసి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలకు శ్రీ పెద్దమ్మతల్లి దేవర జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామనాయకులు మాట్లాడుతూ, ఈ జాతరను ప్రతి ఏడాది భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని, ఈసారి కూడా భారీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జాతరకు హాజరుకావాలని వారు కోరారు. గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ బాధ్యతలతో ముందుకు..

- ఈదూరు పద్మాకర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్



కర్నూలు హాస్పటల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్‌గా కొనసాగుతున్న శ్రీ ఈదూరు పద్మాకర్ తన పదవికి రాజీనామా చేసి, హ్యూమన్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అలాగే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సహాయ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే.. పోరాటం ఉధృతం..!



కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్య ఉద్యోగుల నిరసన కార్యక్రమం శనివారంతో నాలుగో రోజుకు చేరుకుంది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. బాలు నాయక్ మాట్లాడుతూ, ఉద్యోగులకు రావాల్సిన బకాయిల చెల్లింపు, పాత పెన్షన్ పునరుద్ధరణ, పెండింగ్ డీఏలు, ఖాళీ పోస్టుల భర్తీతో పాటు మొత్తం 29 డిమాండ్ల పరిష్కారం కోసం ఈ పోరాటం కొనసాగుతోందన్నారు. నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ నిరసనకు ప్రజల నుండి మంచి మద్దతు లభిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించకపోతే ఈ నిరసనను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు ఉద్యోగులు హెచ్చరించారు.

సోగనూరు లో మురికి కాలువలు శుభ్రం

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు మండలం సోగనూర్ గ్రామమలో టిడిపి గ్రామ అధ్యక్షుడు బోయ జగదీష్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పచ్చధనం అంటూ మురికి కాలువలను శుభ్రం చేశారు. మండల పరిధిలో సొగనూర్ తెదేపా గ్రామ అధ్యక్షుడు బోయ జగదీష్ వర్క్ ఈజ్ వర్షిప్ అనే సూక్తి ను నిజం చేశాడు. స్వయంగా చెలక గంప చేత పట్టి మురికి కాలువలోకి దిగి చెత్త చెదారాన్ని బయటికి తీసేసి అందరికి ఆదర్శంగనిలిచారు. మురికి కాలువలను శుభ్రం చేయడం, రోడ్లను ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి అధికారులుతో పాటు గ్రామ ప్రజలు జగదీష్ ను అభినందించారు. జగదీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి తమ ధ్యేయమన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా మేం ఈ పని చేస్తున్నామని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిషత్తులో కూడా గ్రామ అభివృద్ధి కి కృషిచేస్తానని అన్నారు.

సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: నంద్యాలలో ఈ నెల 17, 18, 19 తేదీలలో జరగనున్న 17వ సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరులోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు, మండల అధ్యక్షుడు పి. గోవిందు, కార్యదర్శి బి. రాముడు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని విమర్శించారు. సిఐటియు స్థాపనకు 56 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని గుర్తుచేశారు. ఈ నెల 17న నంద్యాలలో రాష్ట్ర మహాసభలు ప్రారంభమవుతాయని, అదే రోజు భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బి. శివలక్ష్మి, ఏ. సురేష్, ఎస్. నాగలక్ష్మి, జావీద్, యూనిస్ భాష, వై. శివ, డి. రవికుమార్, బి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పాములపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: పాములపాడు మండలం కేంద్రంలో టీడీపీ, బీసీ, ఎస్సీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. జాతీయ బీసీ సంఘం నాయకులు ఆర్‌ఎస్ఆర్ గోపాల్, ప్రముఖ వైద్యులు డా.నాగన్న, సొసైటి చైర మ్‌న్ గోవింద, టీడీపీ నాయకులు నాయిని మధుసూదన్‌రావు, బీసీ సంఘం నాయకులు మోహన్‌గౌడ్, శివశంకర్ గౌడ్, మురళిమోహన్, మాలమహానాడు నాయకులు అంకన్న, ఎస్సీసెల్ విభాగం నాయకులు లింగాల నాగరాజు, నాయకులు ప్రభాకర్, ఆబ్రహం, దేవభక్తుడు, ఇస్మాయిల్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి అని కొనియాడారు.

బుక్కాపురంలో క్యాన్సర్ పరీక్షలు

మహానంది, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మహానంది మండల పరిధిలోని బుక్కాపురంలో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. శనివారం పీహెచ్‌ఎన్ అమినాబీ ఆధ్వర్యంలో సీహెచ్ఓ పరిమళ వైద్య పరీక్షలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ వైద్యపరీక్షల్లో అనుమానం ఏదైనా ఉంటే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేస్తామని తెలిపారు. ఆశా వర్కర్ నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కిశోర్‌కు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి

మహానంది, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మహానంది పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బందెల కిశోర్ కుమార్‌కు పదోన్నతి లభించినట్లు స్టేషన్ ఏఎస్ఐ మౌలాలి తెలిపారు. 1998 బ్యాచ్‌కు చెందిన ఈయనకు శనివారం పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు పదోన్నతి కల్పిస్తు ఉత్తర్వులు జారీచేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రుద్రవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మండలంలోని రుద్రవరం సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రెండవ ఆదివారం సందర్భంగా సబ్‌స్టేషన్ మెయిటెన్స్ పనులు ఉన్నందున ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు త్రీఫెస్ సప్లయి ఉండదని ప్రజలు సహకరించాలన్నారు. అలాగే త్రీఫెస్ సప్లయి సమయాలు తెల్లవారుజామున 3 గంటల నుండి ఉదయం 9 గంటలకు, మిగిలిన మూడు గంటల సప్లయి షడ్‌డౌన్ పూర్తి అయిన తరువాత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

వాసాపురంలో ఘనంగా పూజలు



రుద్రవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరం అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలిసిన శ్రీవాసాపురం ఆలయంలో వేంకటేశ్వరస్వామి ఘనంగా శనివారం భక్తులచే పూజలందుకున్నారు. ఈసందర్భంగా స్వామివారి దర్శనార్థం మండలంలోని పలుగ్రామాల నుండి ఉదయం కాలిబాటన నడుస్తూ వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ, శివయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తాదులందరికి ఆలయ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

మహాత్మజ్యోతిరావు పూలే గొప్ప సంస్కర్త



కొత్తపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మహాత్మజ్యోతిరావు పూలే ఆశాజ్యోతి, గొప్ప సంస్కర్త అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంపత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్‌లు అన్నారు. వారు శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గుమ్మడాపురంలో ఉపాధి హామి పనుల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మాజీ సర్పంచ్ ఉదయ్‌కుమార్, శ్రీనివాసనాయక్, ఆర్ఎంపి డా. రాము, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి శ్రీబాపు జ్యోతిరావు పూలే



కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి శ్రీబాపు జ్యోతిరావు పూలే అని విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టీసీ మద్దిలేటి అన్నారు. విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ఆధ్వర్యంలో మహాత్మశ్రీ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీసీ మద్దిలేటి మాట్లాడుతూ పూలే బీసీల కోసం చేసిన కృషి మనందరికి స్ఫూర్తిదాయకమని వారి బాటలో నేటి హిందూ యువత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ ప్రాంత కోశాధికారి సందడి మహేష్, ప్రచార ప్రసార ప్రముఖ్ మాళిగి భానుప్రకాష్, ఉపాధ్యక్షులు గోవిందరాజులు, సహకార్యదర్శులు జి గిరిబాబు, సంగు రాంబాబు, కరణం సుధాకర్, జంపాల నవీన్, జెపి సింగ్, పరశురాం, బాబురావు, కురుకుంట్ల సంజీవయ్య, దేవరపోగు రామకిష్ణ, హిందూ బంధువులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



మహానంది, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎంపిహెచ్‌ఈవో ఉశేన్‌రెడ్డి తెలిపారు. శనివారం మహానంది మండల పరిధిలోని తమడపల్లె గ్రామంలో గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ బలమైన ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని, ప్రతిప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వరలక్ష్మీ, అంగన్వాడీ టీచర్ కైరున్నిసా బేగం, గర్భవతులు, పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాల్లో చైతన్యం నింపి వారి అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు మహాత్మజ్యోతిరావు పూలే అని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్ చిన్నరాముడు అన్నారు. శనివారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో జ్యోతిరావూ పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

సామాజిక విప్లవ వీరుడు జ్యోతిరావు పూలే

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: అంటరాని తనంపై అలుపెరగని పోరాటం చేసిన సామాజిక విప్లవ వీరుడు మహాత్మజ్యోతిరావు పూలే అని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ యూనిట్ అధ్యక్షులు అమీర్ బాషా తెలిపారు. శనివారం జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్బంగా ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వైపీపీఎం ఉపాధ్యాయ బృందం రజియా సుల్తానా, నీరజ, మీనాక్షి, విజయభారతి, సీతారామయ్య, సంజీవ, హరి, కొండయ్య, ఆశోక్, సూర్యనారాయణరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుపై దృష్టి సారించాలి

కొత్తపల్లె, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: రైతులు ఆయిల్ ఫాం సాగుపై ప్రత్యేక దృష్టిసారించాలని పతాంజలి మేనేజర్ ఎస్ రమణరెడ్డి రైతులకు సూచించారు. ఆయన శనివారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో ఉద్యానశాఖ పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కనా ఫ్ఎమ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగుచేసే రైతుకు ఒక ఎకరాకు 50 మొక్కల చొప్పున సంవత ్సరం వయసు గల మొక్కలు ఉచితంగా అందిస్తామన్నారు. హెక్టారుకు రూ.10,500లు పంట కాయ ఖర్చులకు, అంతర్ పంట సాగుకు ప్రోత్సాహకం లభిస్తుందన్నారు. ఆయిల్ ఫాం పంట సాగుచేసుకుంటే నాల్గవ సంవత ్సరం నుండి దిగుబడినిస్తు 20 సంవత ్సరాల పాటు దిగుబడి సంవత ్సరానికి లక్షరూపాయల నుండి లక్షాయాభైవేల రూపాయల వరకు ఎకరానికి ఆదాయం వస్తుందన్నారు. పంటసాగుకు ప్రధానంగా నీటి వసతి ఉండాలని, ఆసక్తిగల రైతులు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో శాఖ సహాయకులు ఎన్ విజయ్, అగ్రికల్చర్ ఏఈవో ఎం శ్రీనివాసులు, సిఎఫ్ఎల్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఏబీఎన్ సంస్థల అధినేత రాధాకృష్ణపై ఫిర్యాదు



ఆళ్లగడ్డ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: ఈనెల 4న ఏబీఎన్‌లో ప్రసారమైన కార్యక్రమంలో మహిళలను కించపరిచేవిధంగా ఆ సంస్థ అధినేత రాధాకృష్ణ వ్యాఖ్యాలు చేశారు. ఈవ్యాఖ్యాలను ఖండిస్తు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ గొట్లూరి సుధాకర్‌రెడ్డి, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, అంబటి మహేశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు శనివారం ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో రాధాకృష్ణపై ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచేవిధంగా ఎబిఎన్ అధినేత రాధాకృష్ణ వ్యాఖ్యాలు చేయడం దుర్మార్గమన్నారు. రాధాకృష్ణ వెంటనే మహిళలకు క్షమాపనలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

జనగణనను పారదర్శకంగా నిర్వహించాలి



కొత్తపల్లి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: జనగణనను పారదర్శకంగా నిర్వహించాలని డిప్యూటి తహశీల్దార్ ఆరుణ సిబ్బందికి సూచించారు. ఆమె ఆధ్వర్యంలో శనివారం క్షేత్రస్థాయిలో ముమ్మరంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది ఉన్నా వారి వివరాలు, వాహనాల వివరాలు, ఇంటినివాస వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించేలా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయి శిక్షణ కార్య క్రమంలో టీచర్ అబ్రహం, వీఆర్వోలు పాల్గొన్నారు.

కర్నాటక ఇంటర్ ఫలితాల్లో తెలుగు విద్యార్థిని ప్రతిభ

పాములపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: ఉమ్మడి కర్నూలు జిల్లా పాములపాడు గ్రామానికి చెందిన శ్రీవివేకానంద విద్యావిహార్ కరస్పాండెంట్ రాయపాటి సీతారామ గోపాల్, శ్రీదేవికా దంపతుల ఏకైక కుమార్తె రాగ జ్ఞాపిక ఎంతో కృషితో బెంగుళూరులోని మౌంట్ కార్మెల్ కళాశాలలో ఇంటర్మీడియేట్ ఎలక్ట్రానిక్ అభ్యసించి ఎలక్ట్రానిక్‌లో నూటికి నూరుశాతం మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. వివేకానంద విద్యావిహార్ ఉపాధ్యాయులు, బాలకృష్ణమ్మ, షాజహాన్, సురేంద్ర, నారాయణ, అభివుల్లా రామస్వామి, విజయ్, జయలక్ష్మమ్మ, పుష్పారాణి, కళావతి, గాయంత్రి, శ్రీలక్ష్మిలు అభినందించి మట్టిలో మాణిక్యం లాగ గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాల విద్యార్థులతో పోటీపడి మంచిమార్కులు సాధించడంపై వారు అభినందించారు. మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. **ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరువలేనిది:** రాగ జ్ఞాపిక: మంచిమార్కులు సాధించడానికి పీసీఎం యూనివర్శిటి ఎగ్జామ్స్‌లో డిస్టిక్షన్ సాధించడానికి అధ్యాపకులు స్మితాపాల్, పావన, లత, రేష్మా, అమృత, జోహన, కవిత, రోజ్ మేరీ, సుజాత వీరి ప్రోత్సాహం నాకెంతో అండగా నిలిచిందని వారికి రాగజ్ఞాపిక కృతజ్ఞతలు తెలిపారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే...

: రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



దేవనకొండ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన దేవనకొండలోని పార్టీ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణ కోసం పోరాడిన జ్యోతిరావుపూలే ఆశయాలను స్మరించుకుంటూ వారిమార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, మల్లయ్య, కాకర్ల శాంతికుమార్, వెంకప్ప, రాజాసాహెబ్, బండ్లయ్య, రమేష్, తిమ్మప్ప, వెంకటేష్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మధ్యాహ్నం బోజన పథకం పరిశీలించిన ఎంఈఓ

పగిడ్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం భోజన పథకంను మండల విద్యాశాఖాధికారి-1, యం. మురళీమోహన్‌రెడ్డి పరిశీలించారు. మధ్యాహ్నం పథకంలో మెనూ పాటిస్తున్నారా లేదా అనీ మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనీ మధ్యాహ్నం నిర్వాహకులను మండల విద్యాశాఖాధికారి -1,యర్రం మురళీమోహన్‌రెడ్డి ఆదేశించారు. పాఠశాల ప్రధానోపధ్యాయులు కె.మధుసూధనరావు పాల్గొన్నారు.

బోరుమరమ్మత్తుచేపట్టి విద్యార్థులకు నీటివసతి కల్పించాలి

పగిడ్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నపాఠశాల ఆవరణలో బోరుపనిచేయకపోవడంతో నీటికోసం విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.వారంరోజుల నుండి బోరు పని చేయకపోవడంతో మధ్యాహ్నం విద్యార్థులు ప్లేట్స్ శుభ్రంచసుకు నేందుకు నానాయాతన పడుతున్నారు. ప్రతి రెండవ శనివారం ట్రాన్స్ కో సిబ్బంది మరమత్తుల కోసం ఉదయంనుండి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థులు నీటి కోసం ఇబ్బందులకు గురవుతున్నారు. కావున విద్యార్థుల సౌకర్యార్థం సంబంధితాధికారులు స్పందిచి బోరు మరమ్మత్తు చేపట్టవలసిన అవసరం ఎంతైనావుంది.

మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగిద్దాం

ఆదోనిలీగల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని, పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడిగా, సంఘ సేవకుడిగా పూలే భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం పేద అణగారిని అంటరాని ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారని ఆయన సేవలను కొనియాడారు. ఎస్ఎఫ ఐ పట్టణాధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర్, నాయకులు జగన్, మహేష్, ఉమాకాంత్, నరసింహా, వీరేష్, రాజు పాల్గొన్నారు.

మురికీ కాల్వలను ఏర్పాటు చేయాలి

కోడుమూరు,ఏప్రిల్ 11, ప్రభాతవార్త : స్థానిక ఇంద్రజిత్తు కాలనీలో మురికీ కాల్వలను ఏర్పాటు చేయాలని ఏపి మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సులోచనమ్మ డిమాండ్ చేశారు. కాలనీల్లో అపరిశుభ్రంగా మారిన కాలనీ పరిస్థితులను మహిళా సంఘం సభ్యులు,సిపిఐ నాయకులు హమాలి రాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు మాట్లాడారు. కాలనీల్లో మురికీ కాల్వలు లేక మురికీ నీరంతా రోడ్లపైకి ఎక్కి పారడంతో కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నాయన్నారు. ఈ విషయంపై అనేక సార్లు స్థానిక పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకుపోయినా అధికారులు ఈ కాలనీని సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఇంద్రజిత్తు కాలనీలో మురికీ కాల్వలు ఏర్పాటు చేయడంతో పాటు సి.సి రోడ్లను వేయాలని కోరారు. మహిళా సంఘం నాయకురాలు సుంకులమ్మ,గోవిందమ్మ,శకుంబి పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావ్ జయంతి వేడుకలు

కోడుమూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో శనివారం మహత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గ్రామీణాభివృద్ధి కమిటితో పాటు స్థానిక బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వేరు వేరుగా జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక యూత్ రిక్రియేషన్ సెంటర్‌లో కమిటి సభ్యులు మహత్మ జ్యోతిరావ్ పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేడిసి అధ్యక్షులు డాక్టర్ షాకీర్, గౌరవ అధ్యక్షులు అద్దుగుల వెంకట్రామిరెడ్డి, సభ్యులు బి.రాముడు,హనుమంతప్ప, కందనోలు క్రిష్ణయ్య,వైసీపీ నాయకులు ఎం.ప్రభాకర్, జయరాం, ఉసేనప్ప, బలరామ్, సిపిఎం నాయకులు వీరన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు. **బిజెపి కార్యాలయంలో..:** స్థానిక బిజెపి కార్యాలయంలో కూడా మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా బిజెపి మండల అధ్యక్షులు మహేష్ నాయుడు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి నాయకులు జ్యోతిరావు పూలే ఆశయాల గూర్చి గుర్తుచేసుకున్నారు. స్థానిక బిజెపి నాయకులు నర్రా నాగేశ్వర రావు, సాల్వాడి సురేంద్ర, రంగస్వామి, సునీల్, వెంకటేష్ శర్మ పాల్గొన్నారు.

ముగిసిన మొదటి విడత జనగణన శిక్షణ

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : జనగణనపై మొదటి విడత శిక్షణా కార్యక్రమం మూడవ రోజైన శనివారం ముగిసింది. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో జనగణనలో భాగంగా ఫీల్డ్ ట్రైనర్ల ద్వారా హెచ్ఎల్ఓ యాప్‌లో ఎన్యూమారేటర్లకు, సూపర్ వైజర్లకు ప్రయోగాత్మకంగా కొన్ని ఇళ్లను సర్వే చేయించినట్లు ఏఎస్ఓ తెలిపారు. మే 1 తేది నుండి ప్రారంభమయ్యే గణనలో ఎటువంటి సందేహాలు రాకుండా అందరూ విధిగా క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేలో పాల్గొన్నాలని ఫీల్డ ట్రైనర్లు స్వామి నాదజన్, షాజిత్‌లు తెలిపారు. సర్వేలో ఎలాంటి సంధేహాలు వస్తే వెంటనే ఫీల్డ్ ట్రైనర్లకు ఫోన్ చేసి నివ ృత్తి చేసుకోవాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపిడిఓ క ృష్ణాలు తెలిపారు. జన గణన ప్రక్రియ పకడ్బందిగా నిర్వహించాలని, డేటా సేకరణలో ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. అధికారులు,సిబ్బంది బాద్యతాయుతంగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు.డిప్యూటీతహశీల్దార్లు నాగన్న, సత్యదీఫ్,మండల మాస్టర్ ట్రైనర్లు సాజిద్, స్వామినాదజన్, ఏఎస్ఓ హనుమంతు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులలోనే మెరుగైన విద్యాబోధన

క్రిష్ణగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : ప్రభుత్వ బడులలోనే విద్యార్థులకు మెరుగైన విద్యాబోదన జరుగుతుందని తొగర్చెడు గ్రామంలోని ఐక్య ఉపాధ్యా పెడరేషన్ ఉపాధ్యాయులు అన్నారు. శనివారం రోజు మండల పరిది లోని తొగర్చెడు గ్రామంలో ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రధాన రహాదారుల గుండా ప్రభుత్వ బడులలోనే విద్యార్థులను చేర్పించాలని ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల కన్నా మెరుగైన విద్యాబోధన జరగుతుందన్నారు చాలీచాలీని వసతులతో ప్రవేటు బడులు ఉంటే అన్ని రకాల వసతులతో గదులలో విద్యా బోదన ఉంటుంద న్నారు. కనుక ప్రజలు తమ పిల్లలను గవర్నంట్ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని వారు కోరారు. ఉపాధ్యాయులు ఆకుపోగు నాగరాజు, రాములు, తాయప్ప, చిన్నశేషన్న పాల్గొన్నారు.

కల్లుదేవకుంటలో చోరీ..



మంత్రాలయం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో శనివారం చోరీ జరిగింది. గ్రామానికి చెందిన జగదీష్ అనే వ్యక్తి ఇల్లు ఇబ్రహీంపురం రోడ్డులో ఊరిబయట ఉంది.వారి బంధువుల వివాహవిషయమై మాట్లాడేందుకు గ్రామం లోపల ఉన్న తమబంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి తమ ఇంటికి వచ్చేలోపు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువా లోపల ఉన్న రూ.50 వేలు నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. చోరీ జరిగినట్లు మంత్రాలయం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : భారత దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సంఘ సంస్కర్త, స్త్రీ విద్యా విప్లవానికి మార్గదర్శి సావిత్రిబాయి పూలేనని డిప్యూటీ తహశీల్దార్ నాగన్న అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డిప్యూటీ తహశీల్దార్ నాగన్న ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ స్త్రీ విద్యా సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆమె ప్లేగ్ వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ అసువులు బాసినట్లు గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం క ృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ ఈశ్వరయ్య, సిబ్బంఇ పాల్గొన్నారు.

రక్తదానం చేయడంలో రారాజు.. రాఘవేంద్ర

మద్దికెర, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; మద్దికెర మండలంలోని మారుమూల గ్రామమైన బొజ్జినాయనపేటకు చెందిన రాఘవేంద్ర ఫోటోగ్రాఫర్ వృత్తిని ఎంచుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. కులం, మతం, లింగ బేధాలు చూడకుండా రక్తంఅవసరమైన ప్రతిఒక్కరికీ తనకు ఉన్న ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేయడం అలవాటుగా మలుచుకున్నాడు. ఇప్పటివరకు 50 మందికి తన రక్తాన్ని దానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అర్ధ శతకంసార్లు తన రక్తాన్ని దానం చేయడంతో డాక్టర్లు, బ్లడ్ బ్యాంకు సొసైటీలు, సేవా సంఘాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఆయనను ప్రశంసిస్తున్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆదోనిలీగల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; మండలంలోని పెద్ద తుంబలం గ్రామంలో శనివారం పుష్కల్ ఆగ్రోటెక్ చలివేంద్రాన్ని ఆదోని అవుట్‌లెట్ ఆధ్వర్యంలో ఎస్ఐ విద్యశ్రీ ప్రారంభించారు. ఎస్ఐ మాట్లాడుతూ వేసవి ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. కర్నూలు రీజనల్ హెడ్ అయ్యాస్వామి,ఆదోని స్టోర్ ఇన్‌చార్జి షబ్బీర్,మేనేజర్స్ నరసింహులు,కోసిగయ్య,రామంజి,రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతి రావుపూలే జయంతి వేడుకలు

గోనెగండ్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : మండల కే ంద్రమైన గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయం దగ ్గర శనివారం మండల టీడీపీ ఆధ్వర్యంలో పూలే 199వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టీడీపీ నాయకులు రామాంజినేయులు, మురళినాయుడు, మహాల్ రహంతుల్లా, అక్బర్‌బాషా, బాబునాయుడు, గిర్ని కౌలుట్లయ్య, గంజహళ్లి సుధనాయుడు, శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **గోనెగండ్ల బస్టాండ్ దగ్గర ఆశాజ్యోతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన–** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శం అని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ అన్నారు. శనివారం పూలే 199వ జన్మదిన వేడుకలను మండల కేం ద్రమైన గోనెగండ్లలోని ఆర్‌టీసీ బస్టాండ్ ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్, సీఐటీయూ ఆటోయూనియన్ నాయకులు నబిరసూల్, బంగారి, ఈరన్నగౌడ్, ఆది, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ కన్వీనర్ ఖాసీంవలి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అరి ్పంచారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

ఉపాధి కూలీలకు పెట్టిన ఫేస్ యాప్‌ను రద్దు చేయాలి

మంత్రాలయం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; ఉపాధి కూలీలకు పెట్టిన ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.నారాయణ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చిలకలడోణ గ్రామంలో వ్యవసాయ కూలీలు ఉపాధి పనులు చేసే ప్రాంతానికి వెళ్లి ఉపాధి హామీ చట్టంపై ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా గత సంవత్సరం ఈనెలలో 1,25,000 మంది పనిచేస్తుంటే ప్రస్తుతం 15 వేలకు మించి రావడం లేదన్నారు. గ్రామాల్లో పనిచేసే కూలీలు వారాలుగా పనిచేస్తున్నా ఫేస్ యాప్ పనిచేయక పోవడంతో వారికి ఏరకంగా వేతనాలు చెల్లిస్తారని ఆయన ప్రశ్నించారు. పేదల శ్రమ దోపిడీకి కారణమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వ్యవసాయ కూలీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫేస్ యాప్‌ను రద్దు చేసి ప్రతి కూలీకి రోజు వారి వేతనం రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.తిక్కన్న, కేవీపీఎస్ నాయకులు హెచ్.జయరాజు, శీన, స్థానిక వ్యవసాయ కూలీలు ఆంజనేయ, బి.రామన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఆదోనిలీగల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; ఆదోని పట్టణ శివారులోని నగరూరు వైపు వెళ్లే కి.మీ. నం.493/15-13 వద్ద ఒక గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమైనట్లు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్ఐ మల్లేశ్వరయ్య, రైల్వే హెడ్ కానిస్టేబుల్ సి.శివరామయ్య శనివారం తెలిపారు. మృతుడు బ్లూ జీన్స్ ప్యాంటు, ముదురు నీలం రంగు రెడీమేడ్ షర్ట్ ధరించి ఉన్నాడని, ఎడమ చేతిపైన అంజి అని తెలుగులో పచ్చబొట్టు ఉందని, ఎవరైనా గుర్తు పట్టిన వారు ఆదోని రైల్వే పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడిట్ బృందం తనిఖీ

నందికొట్కూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు వార్షిక తనిఖీలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆకాడమిక్ ఆడిట్ టీం ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలోని ఫిజిక్స్, విభాగం బాటనీ,హిస్టరీచ పొలిటికల్ సైన్స్ మరియు ఎన్.ఎస్ఎస్. విభాగాలను సందర్శించి రికార్డులను పరిశీలించి, అధ్యాపకులకు ఇంకా పని తీరును మెరుగు పరిచేందుకు, విద్యార్తులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రంగముని తెలిపారు. అధ్యాపకుల పనితీరు, రికార్డులపై ఆడిట్ బృందం సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జయంతి ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని సి.ఐ.కి వినతి

నందికొట్కూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త: ఈ నెల 14న 14న డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి పురస్కారించుకొని పట్టణంలో ర్యాలీలు, బహిరంగ సభను నిర్వహించేందుకు అను మతి ఇవ్వాలని కోరుతు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,వామపక్ష పార్టీల నాయకులు సి.ఐ. సుబ్రమణ్యం వినతి అందజేస్తు అలాగే వేడుకలకు హాజర్ కావాలని ఆహ్మాన పత్రికను అందజేశారు.పి.వి.రావు మాలమహానాడు అధ్యక్షులు డా.డి.వెంకటేష్,చెరుకు నడిపెన్న,ఆరేరాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జయన్న, పరిమళరాజు,సిపిఎం నాయకులు నాగేశ్వర రావు, సిఐటియుసీ పట్టణ కార్యదరి ఓవ గోపాలకృష్ణ, బీసీ సంఘం నాయకులు శివశంకర్, జనార్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

పూలే ఆశయాల సాధనలో బిజెపి కట్టుబడి ఉంది

పత్తికొండ,ఏప్రిల్ 11,ప్రభాతవార్త: మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధనలో బిజెపి కట్టుబడి ఉందని ఓబీసీ మోర్చా ఉపా ధ్యక్షురాలు మస్తాన్‌బీ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజ నేయులు తెలిపారు. శనివారం పట్టణంలోని స్తానిక పుబ్లిక్ రీడింగ్ ఆవరణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. వక్తలు మాట్లాడుతు పూలే సామాజిక సమానత్వం కోసం, విద్యా హక్కుల కోసం చేసిన కృషి దేశానికి ఆదర్శప్రాయమని తెలిపారు. పీడిత బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వారు కొనియా డారు.నాయకులు దండి మల్లికార్జున, బ్రహ్మయ్య, కరణం నరేష్, హరీష్‌నాయక్, భగవాన్‌రావు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ ఆర్థిక సహాయం

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మండల పరిదిలోని పోతులపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుల్లె నిర్మలమ్మ వివాహ శుభ కార్యానికి ఆర్థిక సహాయం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్థానిక గ్రామానికి చెందిన ముబీన వివాహానికి తన వంతు సహాయంగా రూ.20 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. పెల్లి కుమార్తె తల్లిదండ్రులు మౌలాలి, చాంద్‌బీలు చిన్న తనంలోనే చనిపోవడంతో ఆమె అవ్వతాతలతోనే పెరిగింది. దీంతో వివాహం చేసేందుకు వారికి ఆర్తిక స్తోమతతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని టిడిపి నాయకుడు పల్లె శివానందరెడి , మాజీ సర్పంచ్ నిర్మలమ్మ ఆర్తిక సహాయం చేశారు. పలువురు నిర్మలమ్మ చేసిన సహాయాన్ని కొనియాడారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే

హొళగుంద, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; అణగారినవర్గాల ఆశాజ్యోతి మహిళ విద్య ప్రదాత మహాత్మా జ్యోతిరావుపూలే అని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేసగిరి పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన హొళగుందలోని బస్టాండులో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ విద్య ద్వారానే విముక్తి లభిస్తుందని నమ్మి సమాజంలో పేర్కొన్న అసమానతలపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే అన్నారు. మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,దుర్గయ్య,డియర్ బాష,రైస్ మిల్ మురళి, ఆదాము, రాము, ఆలూరు వలి, జాకీర్, అశోక్, వెంకటేష్, సురేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత ఇస్తు నగరంలో 100 శాతం ఇంటింటికి చెత్త సేకరణను సమర్థవంతంగా అమలుచేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అన్నారు. శనివారం ఎస్ఆర్‌పేటలోని నగరకార్పొరేషన్ కారా ్యలయం వద్ద స్వచ్చాంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసిన చెత్తసేకరణ వాహనాలను ఆయన ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చెత్తసేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా మొత్తం 91 ఆటోలు మంజూరు చేయబడినట్లు తెలిపారు. అందులో భాగంగానే తొలి విడతలో 20వాహానాలు వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. నగర ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహారించాలన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం రఘు, డిఈఈ పవన్ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం..ఎమ్మెల్యే

నందికొట్కూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహాత్మజ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. శనివారం జ్యోతిరావు పూలే 199వ జయంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు సత్యశోధక సంఘాన్ని స్థాపించి, సామాజిక, సమరసత కోసం పాటుపడిన వైతాళికుడు, కుల వ్యవస్థలోని అంతరాలను రూపుమాపేందుకు అహర్నిశలు కృషిచేసైఇన మహానీయుడని, విద్య ద్వారా విముక్తి లభిస్తుందని నమ్మి సమాజంలో పేరుకుపోయిన అసమానతలపై రాజీలేని పోరాటం చేసిన దన్య జీవి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. ప్రదానంగా మహిళా విద్య కోసం సామాజిక న్యాయం కోసం ఆయన వేసిన పునాదులు నేటికి మనందరికి మార్గదర్శకాలు, ఆయన ఆశయసాధనలో భాగస్వాములవుతూ, వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పునరంకితమవ్వడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళీ అన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సోసైటి చైర్మన్ ముర్తుజావలి, కాతా రమేష్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, జాకీర , జమీల్, పాల్గొన్నారు.

ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న నేతకు సంఘీబావం

వెలుగోడు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, మహిళా విద్య కొరకు, అంటరానితన నిర్మూలనకోసం పాటు పడిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెలుగోడు పట్టణంలోని వేంపెంట సర్కిల్ లో శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘురాముడు యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళీలు అర్పించారు. భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్, బీసీ హక్కుల డిమాండ్ల కోసం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు నాయకులు సంఘీబావం తెలిపారు.బీసీ ప్రదాన డిమాండ్లు, బీసీలకు రక్షణ చట్టం తేవాలని, బీసీ కార్పోరేషన్లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లిటిల్ ఏజెంల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా.ఎం.ఎస్ఇమ్మానియేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్‌సాహెబ్, బీసీ నాయకులు నాగేశ్వర్‌రావు యాదవ్ ఎల్లయ్యయాదవ , తెలుగు అంకన్న, ఏసురత్నం పాల్గొన్నారు.

పిల్లల అబివృద్ధిలో తొలి రెండేళ్లు కీలకము

నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో ఈ నెల 23న తేది వరకు పోషణ పక్వాడా ద్వారనా అరోగ్య అవగామణ కల్పించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి పిలుపు నిచ్చారు. శనివారము కలెక్టరేట్‌లోనివీడియో కాన్ఫరెన్సు హాల్లో మహిళా మరియు శివు అబివృద్ధి సాదికారత శాఖలో పని చేస్తున్న అదికారులకు నిర్వహించిన ఓరియంటేషనన శిక్షన కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భముగా మటాల్డఉతూ పోషణ్ పక్వాడా 8వ ఎడిషన్ కార్యక్రమాన్నిఇ ఈ నెల 23వ తేదిన వరకు సమర్దవంతముగా నిర్వహించి ప్రజల్లో పోషకాహార అరోగ్యకరమైన అలవాట్లపై విస్తృ అవగాహణ కల్పించాలని అదికారులకు సూచించారు.ప్యాక్ చేసిన జింక్ ఫుడ్ వినియోగము వల్ల అరోగ్యంపై తీవ్రంమైన ప్రభావాలు పడుతున్నాయని అమె హెచ్చరించారు. అదిక ఉప్పు, సోడియం కలిగిన అహారమువల్లగుండె సంబందించి వ్యాదులు మూత్రపిండ సమస్యలు వచ్చే అవకాశము ముందని పేర్కొన్నారు. అలాగే జింక్ పుడ్ వల్ల కాళీ కేలరీలు అదికముగా శరీరములో చేరి ఊబకాయం మదుమేహము వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.పీచు పదార్థాల లోపము కారణంగా జీర్ణక్రియ సమస్యలు మలబద్దకము వంటి ఇబ్బందులు వస్తాయని సహజమైన పండ్లు, కూరగాయలు పోషకాహారము తీసుకోనేలా అవగామణ కల్పించాలని అదికారులకు సూచించారు. అదనపు చెక్కెరలు ప్రిర్వేటిన్స్ ఉన్నఅమారము పిల్లల్లో ప్రవర్థనా సమస్యలు ఏకాగ్రత లోపము అతి చురుకుదనము వంటి సమస్యలుకు దారి తీస్తుందని తెలిపారు. మన సంప్రదాయ అహారము అరోగ్యానికి బలమని స్థానిక అహారపు అలవాట్లను ప్రోత్సహించాలని కలెక్టరు సూచించారు.

సమగ్రాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే



మంత్రాలయం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; సమాన హక్కులు.. సమగ్రాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని, పూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మంత్రాలయం పట్టణంలోని టీడీపీ ఇన్‌చార్జి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పూలే సమాజంలో ఉన్న కుల వివక్షను ఎదుర్కొని, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. సమాన హక్కులు అందరికీ అందాలని జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని చెప్పారు. అలాంటి మహానుభావుల ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబునాయుడు బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. మహిళల సాధికారతతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాన సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రత్యేకంగా బీసీ వర్గాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశాడన్నారు. 2024-25లో సుమారు రూ.39 వేల కోట్లు నిధుల కేటాయింపు, 2025-26లో రూ.47 వేల కోట్లకు పైగా బడ్జెట్ పెంపు, బీసీల కోసం ప్రత్యేకంగా రూ.51 వేల కోట్ల వరకు ఖర్చు లక్ష్యంగా చేశాడన్నారు. ఈ ఏడాదిలోనే బీసీ సంక్షేమానికి రూ.15 వేల కోట్ల వ్యయం చేశాడన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు, చట్టసభలలో 33శాతం రిజర్వేషన్‌ల కోసం చర్లయు, బీసీ కులగణనకు నిర్యం, మరింత న్యాయం కోసం కీలక అడుగు పడిందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను సాధిద్దాం..

: టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్

హొళగుంద, ఏప్రిల్ 11, ప్రభాతవార్త; సమాజంలో అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకెళ్లాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రమైన హొళగుందలో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్, నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్‌ను నాయకులు, ప్రజలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, మల్లయ్య, యువ నాయకులు భువనేష్‌గౌడ్, రంజిత్‌గౌడ్, ముల్లావలి, దుర్గయ్య, పంచగుండిగ వెంకటేష్, మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహామాన్, యువ నాయకుడు గిరి, తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడి వీరేష్, సింధువాళం మల్లి, బాగోడి రాము, జనసేన వెంకటేష్, గోవర్ధన్, వీరేష్, మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

14న సంఘ గీతాలాపన "స్వరనీరాజనం"



కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: వందసంవత ్సరాల సంఘ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు సంభవించినప్పుడు తిరిగి మళ్లీ పునరుజ్జీవనం పొందడానికి, దేశభక్తి భావన నింపడానికి ఎందరో మహనుభావులు రచించి పాడిన అద్భుతమైన పాటలు జిల్లాలోనే మొట్టమొదటిసారిగా శతాబ్ది సమయాన సంఘ గీతాలాపన స్వరనీరాజనం పేరుతో నిర్వహించబోయే ఈ సంగీత విభావరిలో అవిష్కరించబోతున్నామని ప్రముఖ న్యాయవాది ముద్దనూరు శ్రీధర్ తెలిపారు. సంస్థ ఉపాధ్యక్షులు మాకం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సఘ్ సాంస్కృతిక విభాగమైన సంస్కృత భారతి వారి ఆధ్వర్యంలో టీజీ వెంకటేష్ కళ్యాణమండపం ఆఫీసర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యఅతిథిగా నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్, విశిష్ట అతిధిగా ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డా.నరసరాం, ప్రధాన వక్తగా ఏలే శ్యాం కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు. యం డి వై రామశర్మ, సందడి మహేశ్వర్, మాళిగి భానుప్రకాష్, బిలకంటి మురళి పాల్గొన్నారు.

మహాత్మ ఫూలే సేవలు చిరస్మరణీయం

: జ్యోతిరావు ఫూలే 200వ జయంతి వేడుకలు

కర్నూలు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :

జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయమని, విద్యతోనే సమాజ మార్పు సాధ్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. జ్యోతిరావు ఫూలే 200వ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని బిర్లా గేట్ సర్కిల్ వద్ద ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్న కాలంలో ఫూలే విద్యను ఆయుధంగా ఉపయోగించి సమాజ మార్పుకు కృషి చేశారని తెలిపారు. మహిళా విద్యకు సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఫూలే ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, కర్నూలులో బీసీ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరు, ఆదోని తదితర ప్రాంతాల్లో వివిధ భవనాల నిర్మాణం, చేనేత అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. బీసీల సాధికారత కోసం ఐక్యత అవసరమని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ, 1827 ఏప్రిల్ 11న జన్మించిన జ్యోతిరావు ఫూలే మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం గొప్ప పోరాటం సాగించారని తెలిపారు. బాల్య వివాహాలు, కుల వివక్ష నిర్మూలనలో ఆయన చేసిన కృషి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉండటం ఆందోళనకరమని, ముఖ్యంగా మహిళల విద్యపై ప్రత్యేక దృష్టి అవసరమని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు స్థానిక నాయకులు,

అధికారులు సమన్వయంతో పని చేయాలని, పిల్లలకు విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తు మెరుగుపడుతుందని తెలిపారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి ప్రసూన మాట్లాడుతూ, ఎంపీ కేటాయించిన నిధులతో బీసీ హాస్టళ్లలో మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ బీసీల సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి అవసరమని సూచించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని జ్యోతిరావు ఫూలే సేవలను కొనియాడారు. విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య రూపకం సభికులను ఆకట్టుకుంది.

ఆత్మకూరు పోలీస్ డివిజన్లో ఆపరేషన్ వజ్ర పహార్

: కార్డన్ అండ్ సర్చ్ విజయవంతం

ఆత్మకూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీస్ ఈగల్ చీఫ్, ఆకే రవి కృష్ణ ఐపీస్ ., ఐజి పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీస్ ఆదేశాల మేరకు శనివారం ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామంజి నాయక్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు ఆదేశాలను పాటిస్తూ మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం"ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం,కృష్ణపురం తదితర ప్రాంతాలలో సుమారు 35 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా కొనసాగించారు ఈ సందర్భంగా ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్

మాట్లాడుతూ నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసేందుకు ఈ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని అన్నారు అనుమానితులు ,నేరచరిత్ర గలవారి ఇళ్ళలో తనిఖీలు చేపట్టారు.ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు,ఖాళీ భవనాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు.సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా"ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యాక్రమంలో ఆత్మకూరు అర్బన్ సీఐ,ఓ.మహేశ్వర్ రెడ్డి ఆత్మకూరు రూరల్ సీఐ,సురేశ్ కుమార్ రెడ్డి, నారాయణ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

కడివెళ్ళ లో ఆపరేషన్ వజ్ర పహార్ కార్డన్ సెర్చ్

ఎమ్మిగనూరు రూరల్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడివెళ్ళ గ్రామంలో ఆపరేషన్ వజ్ర పహార్లో విస్తృత స్థాయి కార్డన్ సెర్చ్ డిఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు.శనివారం ఈ సందర్భంగా డీస్పీ భార్గవి,ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి, గోనెగండ్ల సీఐ చంద్రబాబు ఎస్ ఐ శ్రీ నివాసులు సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో సోదాలు నిర్వహించారు.అనుమానాస్పద షాపులు, అక్రమ మద్యం విక్రయాలు, గుట్కా నిల్వలు వంటి అంశాలపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.వీడియోగ్రాఫర్ పర్యవేక్షణలో.రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేసి ఈ సోదాల్లో రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను,అలాగే గ్రామంలో బెల్ట్ షాపులు, నాటుసారా,పంట పొలాల్లో గంజాయి సాగు చేయడం, గంజాయి విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలుతప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామ ప్రజలు మహిళలతో మాట్లాడి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డీపీఓలో ఫూలే జయంతి వేడుకలు

కర్నూలు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :

జిల్లా పోలీసు కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఫూలే జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఫూలే చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి మహాత్మా జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నారాయణ, పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఎఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

జ్యోతిరావు ఫూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలు

- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

మహాత్మా జ్యోతిరావు ఫూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా పట్టణంలో నీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కారసాని రామిరెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక మాలి కుటుంబంలో జన్మించారు. ఆయన భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్తగా ప్రసిద్ధి చెందారు. కుల వివక్ష, అంటరానితనం, స్త్రీల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతూ, 1848లో తన భార్య సావిత్రిబాయి ఫూలేతో కలిసి బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1888లో మహాత్మా బిరుదు లభించింది అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పూలమాల సమర్పించి, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు (దేవుడు), కే. సురేష్, వెంకటసుబ్బయ్య, ప్రతాప్, కృష్ణ గౌడ్, సుబ్బయ్య, సుబ్బరాయుడు గౌడ్, కుమ్మరి మహేష్ లతో పాటు వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జిల్లెల్ల శంకర్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, లింగాల శేషిరెడ్డి, కునుకుంట్ల రామన్న, ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ఫూలే ఆశయాలను సాధిద్దాం: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి

ఆదోని ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశిద్దామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు. శనివారం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి జ్యోతిరావు ఫూలే 199వ జయంతి కార్యక్రమానీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకుంటారు. సంఘ సంస్కర్త, మహిళా విద్య, కుల నిర్మూలన కోసం పోరాడిన ఫూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారన్నారు. దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన ఆయనను "మహాత్మ"గా పిలుస్తారనీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరిస్తూ దేశవ్యాప్తంగా బీజేపీ నివాళులర్పిస్తారన్నారు. :సామాజిక మానవత్వం కోసం జీవితా అంకితం టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు. టిడిపి యువ నాయకుడు భూపాల్ చౌదరి. సామాజిక మానవత్వం కోసం జీవితాన్ని అంకితం చేశారని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు భూపాల్ చౌదరి

అన్నారు టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, 199వ జయంతి సందర్భంగా శనివారం మహాత్మా జ్యోతిరావు ఫూలే గారిని ఘనంగా నివాళి అందించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టిడిపి యువ నాయకులు భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో జ్యోతిరావు ఫూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉమాపతి నాయుడు మాట్లాడుతూ మహానీయుడు జ్యోతిరావు ఫూలే గారు సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంస్కర్త. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. మహిళల విద్యకు, దళితుల హక్కులకు బాటలు వేసిన మహోన్నత నాయకుడు ఫూలే గారు. ఆయన చూపించిన మార్గంలోనే మనం నడుస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడానికి కృషి చేయాలి. జ్యోతిరావు ఫూలే గారి ఆశయాలు మనకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బత్తిని కుబేర్నాథ్, ఉరుకుంద డైరెక్టర్ రంగస్వామి, నాయకులు కర్నూలు పార్లమెంట్ టిడిపి వైస్ ప్రెసిడెంట్ రంగన్న, ఆదోని మండల అధ్యక్షులు శివప్ప, ఆదోని పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, క్లస్టర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ అంజి, ఆదోని మండల ప్రధాన కార్యదర్శి రంగన్న, ఎక్స్ కౌన్సిలర్ బాలాజీ, సిద్ధ, సంజీవ్, అయ్యన్న, అల్తాఫ్,కర్నూల్ పార్లమెంట్ టిడిపి కార్యదర్శి వీరేష్, శాదిక బేగం, శివ, గిడ్డయ్య, వెంకటేష్, వీర, జీవన్, నాగరాజ్, సాదేశ్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు : మాజీ ఎమ్మెల్యే సాయి

ఆదోని ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆదోని వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మ జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి నివాళుల ర్పించడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు ఫూలే 1827 ఏప్రిల్ 11 తారీఖున జన్మించడం జరిగింది ఆయన జన్మించే దాదాపుగా 200 సంవత్సరాల అయింది మరి అప్పుడున్న టువంటి రోజుల్లో అంటరానితనం అధికంగా ఉండేది మరి అటువంటి రోజుల్లో ఆయన భార్యకు విద్యా బుద్ధులు నేర్పించి తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చేసిన తర్వాత స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాలలు కట్టించి వారందరికీ విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో అన్ని విధాలుగా మహిళలకు

చేయూతనిచ్చినటువంటి మహా నేత మహాత్మ జ్యోతిరావు ఫూలే వాటితో పాటు ఆయన స్థాపించినటువంటి బాల హత్య ప్రతిబంధ గృహ అనే సంస్థ వితంతు గర్భిణీలు లకు అండగా నిలబడిన నేత జ్యోతిరావు ఫూలే ఆయన 1973లో సత్యశోధ ఇలా అనేక రకాలుగా సంస్థలు ఏర్పాట్లు చేసి ప్రజలను రాజకీయ చైతన్యవంతులుగా చేస్తూ భారతదేశంలో చిరస్థాయిగా పేదల గుండెల్లో నిలిచిపోయినటువంటి మహానేత మహాత్మ జ్యోతిరావు ఫూలే మరి అటువంటి మహానుభావులు అడుగు జాడల్లో మనమందరం కూడా నడవాలని అన్నారు. ఈరోజు మన రాష్ట్రంలో చూస్తా ఉన్నాం ఎక్కడ కూడా మహిళలకు భద్రత లేదు రక్షణ లేదు గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో సచివాలయాలు ఏర్పాటు చేసి అక్కడ ఒక పోలీసు వ్యవస్థ ఏర్పాటు చేసి మహిళలకు అండగా ప్రభుత్వం ఉండేది మళ్ల ఇప్పుడు కామాంధులు సైకోలు ఇండ్లలో దూరి మహిళల మీద అత్యాచారాలు హత్య చేస్తా ఉన్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం బాధ్యత లేదని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఆదోని పార్టీ పట్టణ అధ్యక్షులు బి దేవా మల్లెల తాయన్న ఇర్ఫాన్ భాషా హరి చిన్న వీరప్ప కుప్పయ్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఫయాజ్ ఆర్వీ బాబు ఆర్కే రామకృష్ణ పరిగెల నారాయణ శ్రీలక్ష్మి గాజుల నాగరాజు శిక్షావలి దానప్ప సాంబ చంద్రశేఖర్ సోను టిప్పు అబ్దుల్ యాసిన్ భాష బాబు ఫక్రుద్దీన్ చంటి గంగాధర్ మనీ పూర్ణ నాగరాజ్ వచ్చేరప్ప నిసార్ బాషా జమీల్ బాషా సాయి చిన్న ఈరన్న ఆల్వి సాయి సందీప్ వెంకోబా బంగారి తదితరులు పాల్గొన్నారు

కిసాన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

కర్నూలు అర్బన్ ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన అనంతరం, కిసాన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కిసాన్ కాంగ్రెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కిసాన్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోందని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. గతంలో

కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన గ్రీన్ రివాల్యూషన్ దేశంలో ఆహారోత్పత్తిని పెంచడంలో కీలకంగా మారిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని, పంటలకు సరైన ధరలు లభించక నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ చైతన్యం తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులైన ఏ. రామకృష్ణారెడ్డి, ఉప్పల భాస్కర్ రెడ్డి, ఈ. భరత్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్.సి. బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డి.వి. సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

: ఫూలే ఆశయాల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

సామాజిక విప్లవకారుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు ఫూలే 200వ జయంతిని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి, ఆయన అణగారిన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడని కొనియాడారు. దేశంలో మహిళా విద్యకు పునాది వేసిన తొలి పాఠశాలను స్థాపించిన ఘనత జ్యోతిరావు ఫూలే-సావిత్రిబాయి ఫూలే దంపతులకే దక్కుతుందని పేర్కొన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఫూలే చేసిన పోరాట స్ఫూర్తి నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. ఫూలే ఆశయాల బాటలోనే కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా తోడ్పాటు అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ఈ ఏడాది బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రూ. 51 వేల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అదేవిధంగా బీసీ సబ్ ప్లాన్ కింద రూ. 15 వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను తగ్గించి అన్యాయం చేశారని ఆరోపించారు. బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాగంటి ఆలయ చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి రామ శేఖర్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవ వధువులకు ఉచిత పెళ్లి కానుకల పంపిణీ

- బిసి రాజారెడ్డిగుర్రెడ్డి-లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం

బనగానపల్లె, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన నవ వధువులకు ఉచితంగా పెళ్లి కానుకలు అందజేస్తున్నట్లు బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. శనివారం బనగానపల్లె పట్టణంలోని తెలుగు పేటకు చెందిన జక్కు చిన్న సురేష్, కీ.శే. రమాదేవి దంపతుల కుమార్తె చంద్రిక వివాహం సందర్భంగా వరుడు పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న దంపతులకు బిసి రాజారెడ్డి పెళ్లి కానుక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2022 సంవత్సరంలో ప్రారంభించిన ఈ పెళ్లి కానుక పంపిణీ కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక మందికి లబ్ధి చేకూరిందన్నారు. 2025-2026 సంవత్సర కాలంలో 262 మంది నవ వధువులకు పెళ్లి కానుకలు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కానుకలో రూ.2 వేల విలువ చేసే పెండ్లికూతురికి చీర, పెండ్లికొడుకుకు ప్రముఖ షియారామ్ కంపెనీ షర్ట్ మరియు ప్యాంట్ ఉంటాయని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఈ సేవను అందిస్తున్నామని పేర్కొన్నారు. వధువు తరఫున పెళ్లి ఆహ్వాన పత్రికతో తనను సంప్రదిస్తే కానుకను అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిసి రాజారెడ్డి కోరారు.

ఫూలే ఆలోచనలతో సమాజంలో సమానత్వం సాధించాలి

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :

మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా కర్నూలు బిర్లా గేట్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఇంచార్జ్ అనంతరత్నం, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సుంకన్న, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతరత్నం మాట్లాడుతూ, సామాజిక అసమానతలు, కులవ్యవస్థ నిర్మూలన కోసం జ్యోతిరావు ఫూలే చేసిన సేవలు అపారమని తెలిపారు. మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి ఫూలే కృషిని స్మరించారు. ఫూలే ఆలోచనలతో సమానత్వం సాధించాలని పిలుపునిచ్చారు.

గంజాయి విక్రయం గుట్టు రట్టు

: 8 మంది అరెస్ట్, 3.1 కిలోల స్వాధీనం

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

కర్నూలు టౌన్ బళ్లారి చౌరస్తా సమీపంలోని వీకర్ సెక్షన్ కాలనీలో గంజాయి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు బట్టబయలు చేశారు. గోప్య సమాచారం మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో ప్రత్యేక దాడులు నిర్వహించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడిలో కల్లూరు తహసిల్దార్ కే. ఆంజినేయులు (గెజిటెడ్ అధికారి), రెవెన్యూ అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సంఘటనా స్థలంలో గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకుని వారి సమక్షంలో పంచనామా నిర్వహించారు.పట్టుబడిన వారిలో షేక్ అక్బర్ బాషా నందికొట్కూర్ ప్రస్తుతం చెన్నమ్మ సర్కిల్, తెలుగు సాయి వన్ టౌన్, శికారి చరణ్ బంగారుపేట, వాల్మీకి శ్రీనివాసులు బంగారు పేట, మల్లెపోగు జయసింహా మునగాలపాడు గ్రామము, తమ్మిడిపల్లి పెద్ద రంగస్వామి అరోరా నగర్, తొగరి మోలి కిషోర్ శ్రీరాంనగర్, బండారి శాంతి వర్ధన్ శ్రీరాంనగర్, చెందినవారు. అరకు ప్రాంతం నుంచి గంజాయి తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ. 500కు విక్రయిస్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నారు. దాడి సమయంలో సుమారు 2.250 కిలోల గంజాయి పెద్ద పొట్లాల్లో, అలాగే 59 చిన్న ప్యాకెట్లలో 0.845 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 3.1 కిలోల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయి నిల్వ, రవాణా, విక్రయం నేరమని తెలియజేస్తూ ఎనిమిది మందిని అరెస్ట్ చేసి, ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. స్వాధీనం ప్రక్రియ, అరెస్టు మొత్తం వీడియో మరియు ఫోటో రూపంలో రికార్డు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు పోలీసులు తెలిపారు.

గోమాత గర్భాశయములో 100కేజి వ్యర్థాలు

: సర్జరీ చేసి బయటకు తీసిన పశువైద్యులు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త :

ఇటీవల కాలంలో భయంతో కూడిన భక్తి అదికము కావడము గోమాతనలను పూజించడము అదికము అయింది. ఇదే అదునుగా తీసుకుని కొందరు గోవులను కొనుగోలు చేసి గ్రామంలోకి వదలడము జరుగుతుంది.దీనితో అవులు మేత లేని సమయంలో చెత్త ప్లాస్టిక్ పేపర్లు కవర్లు తినడముతో అవులు ప్రాణహానీ జరుగుతుంది అలాంటిదే కోవెలకుంట్లలో పుల్లయ్యకు

చెందినకు చెందిన అవు పురుడు పోసుకున్న పిదప కడుపు తీవ్రంగా ఉబ్బడముతో గిల గిల తన్నుకుంటుంగా యజమాని పుల్లయ్య పశువైద్యులకు సమచారము అందించారు. దీనితో వైద్యుల అవు స్థితిని గమనించి

వెంటనే రూమేనాటమీ అపరేషన్ చేయలని చెప్పి గర్భాశయము ఓపన్ చేయగా అందులో 100 కేజిలో చెత్త ప్లాస్టిక్‌ను బయటకు తీశారు అపరేషన్ అనంతరము అవు అరోగ్యముగా ఉంది.అయితే అవులను పూజించడము మంచిదే అలాగే కొనుగోలు చేయు యజమానుల కాస్త గ్రామం మీదికి వదలకుండా ఎవరి అవులను వారు సురక్షితముగా ఇంటి వద్ద ఉంచుకుని మేతలు వేసి కాపాడుకోవాలని గ్రామ పంచాయితీ ఈఓ ప్రకాశ్‌నాయుడు యజమానులను కోరారు.